జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 30 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 7



## భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- లైటింగ్, గ్రీనరీ, వాల్ పెయింటింగ్ ఏర్పాటుతో కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు
- కళలు, సాంస్కృతిక కార్యక్రమాల అవసరాలకు తగట్టు కళాక్షేత్రాన్ని తీర్చిదిద్దాలి
- భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి, చేపట్టవలసిన ఆధునీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్




2లో...



# 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు

- 220 కోట్లతో అభివృద్ధి క్రింద త్రాగునీటి పనులు
- నగరాన్ని ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఖమ్మం నగరంలో 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శనివారం ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టే అభివృద్ధి పనులు నాలుగు కాలాల పాటు స్థిరంగా ఉండే విధంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. కార్పొరేటర్లు, ప్రజలు మున్సిపల్ కమీషనర్ కు సహకరిస్తూ పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చూడాలని అన్నారు. అమృత్ పథకం క్రింద ఖమ్మం మున్సిపాలిటీకి 220 కోట్ల రూపాయలు

మిగతా 2 లో...



# పేదల పెన్నిది, చిన్నారుల పాలిట దైవం డాక్టర్ కూరపాటి

- వైద్యరంగంలోనూ సామాజిక రంగంలోనూ సేవ చేయటంలో మహా ఘనుడు
- డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు

2 లో...

## సబ్ కలెక్టర్ ఆదేశాలతో పోస్ట్ ఆఫీస్ ముందు ఫుట్పాత్ ఆక్రమణల తొలగింపు

- ఫుట్ పాత్ ఆక్రమణల్లో అధికారుల పాత్ర ఎంత
- ఆక్రమణదారులే మరొకరికి అద్దెకు ఇచ్చి దోపిడీ



**సత్తుపల్లి నవంబర్29(ప్రజాజ్యోతి):** సత్తుపల్లి పట్టణంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఫుట్పాత్ ఆక్రమణలను కల్లూరు ఆర్డీవో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశాల మేరకు సత్తుపల్లి మున్సిపల్ అధికారులు తొలగించారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో సత్తుపల్లి సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ జి.రాజేష్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న అక్రమణల గురించి సత్తుపల్లి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. సంవత్సర



కాలంగా మున్సిపల్ అధికారులు

మిగతా 2 లో...

## శివ పూజ, భజన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి నవంబర్29(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి చేసిన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అనుచరులు వంగరి రాకేష్ ఇటీవల అయ్యప్ప మాల ధరించి,వారి స్వగృహంలో శివ పూజ అయ్యప్ప భజన కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై పూజలో పాల్గొని, అయ్యప్ప భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో 40 రోజులు దీక్ష అయ్యప్ప మాల ధరించి, ఎన్నో పూజలు చేసిన వారందరికీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఎల్లప్పుడూ అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ఉన్నారు.



## 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

మంజూరు చేయడం జరిగిందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు కూర్చొని చేపట్టాల్సిన పనుల యొక్క డిపిఆర్ తయారు చేయాలని అన్నారు.డిసెంబర్ నెలలో అమృత్ పనులకు టెండర్ పిలిచి రాబోయే వేసవి కాలం నాటికి పనులు పూర్తి చేయాలని, నగర వ్యాప్తంగా 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో డ్రైయిన్ నిర్మాణం కోసం మరో 200 కోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు.ఖమ్మం ఖిల్లాకు రోప్ వే సౌకర్యం కల్పించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని,లకారం ప్రక్కన శిల్పారామం నిర్మిస్తున్నామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చర్యలు చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లారం సర్పంచ్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఏలూరి.విజయలక్ష్మి.



**మధిర ప్రజా జ్యోతి** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మధిర మండలం మల్లారం సర్పంచ్ పదవికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు సతీమణి ఏలూరి విజయలక్ష్మి శనివారం నామినేషన్ పత్రాలు అందజేశారు.నరేంద్ర మోడీ పరిపాలన గ్రామాలలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి వివిధ రకాల పథకాలు బిజెపి విజయానికి తోడ్పడుతాయని భావించారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో బీజేపీ మండలఅధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి, టౌన్ అధ్యక్షులు శివరాజ్ సుమంత్,నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు,మండల ప్రభారి నెల్లూరి గోపాలకృష్ణ బెనర్జీ, మండల కన్వీనర్ గుండా చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాపట్ల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి వనమా రామకృష్ణ మండల కార్యదర్శి ఏలూరి కృష్ణారావు,కోశాధికారి గరిడేపల్లి వేణు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళా క్షేత్రం ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శనివారం భక్త రామదాసు కళాక్షేత్రాన్ని మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. కళాక్షేత్రం మొత్తం కలియతిరుగుతూ చేయవలసిన పనులను పరిశీలించారు. కళాక్షేత్రంలో చేపట్టవలసిన ఆధునీకరణ పనులపై టాప్ ప్రూఫ్ లీకేజీ, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్,పార్కింగ్,కలర్ వాష్,పరిసరాలలో పచ్చదనం కోసం మొక్కల పెంపు,నిర్వాహణ,మరమ్మత్తు పనులపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కళలకు,కళాకారులకు పుట్టినిల్లయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆధునీకరించి, మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు.భక్తరామదాసు కళాక్షేత్రం ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటుకు చర్యలు,గోడలకు సంప్రదాయక వాల్ పెయిటింగ్స్, సీటింగ్ అరేంజ్మెంట్స్, టాప్ ప్రూఫ్ వాటర్ లీకేజీ, కళాక్షేత్రం బయట పరిసరాల్లో గ్రీనరికి చర్యలు, పూర్తి స్థాయి మరమ్మత్తు పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం,కళాక్షేత్రంలో ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని,వెనుక ఉన్న ప్రేక్షకులకు డయాస్ స్పష్టంగా కనిపించేలా రూపొందిచాలని అన్నారు. కళాక్షేత్రం సౌండ్ ప్రూఫ్,లోపల ఆడియో మైక్ వ్యవస్థ పక్కాగా ఉండేలా చూడాలని తెలిపారు. ముందు సీట్లలో కూర్చునే ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా స్టేజీ ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ అన్నారు.ఇంజనీరింగ్ అధికారులు తయారుచేసిన మోడల్ డిజైన్ మ్యాప్ లు, ఆర్కిటెక్చర్ రూపొందించి నమూనా వీడియోను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ దీక్షా రైనా,పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమీషనర్ అనిల్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు సైదులు, మునిసిపల్ డిఇ ధరణి కుమార్, ట్లౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ ఆదేశాలతో పోస్ట్ ఆఫీస్ ముందు పుట్పాత్ ఆక్రమణల తొలగింపు

(మొదటి పేజీ తరువాయి...)

ఆక్రమణదారుల ను తొలగించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆర్టిఐ ద్వారా సంబంధిత శాఖల నుండి సమాచారం తీసుకున్న సత్తుపల్లి పోస్టల్ డివిజన్ ఇన్స్పెక్టర్ జి. రాజేష్ ఆధ్వర్యంలో పోస్టల్ సిబ్బందితో కలిసి శనివారం నాడు కల్లూరు ఆర్డీఓ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ను స్వయంగా కలుసుకొని ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఫుట్ పాత్ ఆక్రమణలను వెంటనే తొలగించ వలసిందిగా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఫుట్ పాత్ లు ఆక్రమించుకుని వ్యాపారం చేసుకునే కొందరిని తొలగించి,మరి కొందరి పట్ల మెతక వైఖరి చూపడం ఏమిటి అని సత్తుపల్లి పట్టణంలో తొలగించబడిన చిరువ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణదారుల్లో కొందరు పట్టణానికి చెందిన విలేకరులు కూడా ఉన్నారు అని చర్చించుకుంటున్నారు. పంచాయతీ,గ్రామపంచాయతీ,నగరపంచాయతీ స్థాయి నుండి నేడు మున్సిపాలిటీగా కొనసాగుతున్న సత్తుపల్లి పట్టణంలో ఫుట్పాత్ ల ఆక్రమణల పరంపర కొనసాగుతూనే ఉంది. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ కి ఇరు వైపులా ఆర్టీసీ కాంప్లెక్స్ లను నిర్మించి టెండర్ ప్రాతిపదికన అద్దెల కు ఇవ్వడం జరిగింది. దానిని వారే మళ్లీ రెన్యువల్ చేయించుకుని కొనసాగుతున్నారు. అందులో తప్పిదం ఏమీ లేదు. కానీ అద్దెల కు తీసుకున్న వ్యాపారస్తులు ఒక అడుగు ముందుకు వేసి ఫుట్పాత్ లపై ఆయా చిరు వ్యాపారస్తులకు నెలకు ఇంత అని ఒప్పందం కుదుర్చుకుని దుకాణదారులు చెల్లించే నెలసరి అద్దె ఫుట్పాత్ వ్యాపారస్తుల నుంచి వస్తున్న అద్దెల నుంచే కావడం గమనార్హం. కాలక్రమేణా ఫుట్ పాత్ ఆక్రమణలు అవినీతి అంతులేకుండా పోయిందనేది ప్రజల అభిప్రాయం. పాదచారులు నడవడానికి వినియోగించడానికి దోహద పడవలసిన ఫుట్పాత్లపై పాదచారులు కొందరు గొడవలకు దిగిన సందర్భాలు లేకపోలేదు. పట్టణంలోని వెంగళరావు నగర్ కాలనీ నుంచి హనుమాన్ నగర్ బ్రిడ్జి వరకు ఫుట్పాత్లపై వ్యాపారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఫుట్ పాత్ లపై వ్యాపారం అంటే చిరు వ్యాపారులు సంపన్నులు కాదు. బడుగు బలహీన వెనుకబడిన వర్గాల పేద మధ్యతరగతి వారు అధికంగా ఉన్నారు. నియోజకవర్గానికి కేంద్రం కనుక వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వస్తూపోతూ కొనుగోలు చేస్తుంటారు. స్థానిక బస్టాండ్ సెంటర్ బాలాజీ థియేటర్ సెంటర్ రింగ్ సెంటర్ లోని కొంత మంది చిరువ్యాపారుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన సంఘటనలు లేకపోలేదు. ఇక పోతే ఇటీవల కాలంలో ఫుట్పాత్లపై నిర్వహిస్తున్న ఇడ్లీ బండి వద్ద టిఫిన్ తీసుకెళ్తూ నాసిరకం తో నిర్మించిన డివైడర్ అంచు పగిలి ఒక వ్యక్తి లారీ క్రిందపడి విగత జీవుడైన సంగతి తెలిసిందే. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో బయటి ప్రపంచానికి తెలియని సంఘటనలు కోకొల్లలు. ఇవన్నీ సంబంధిత మున్సిపాలిటీ అధికారులు కనుసన్నల్లోనే జరుగుతున్నాయని ప్రచారం లేకపోలేదు.ఇదిలా ఉండగా కేవలం ఇందులో ఒక మునిసిపాలిటీ అధికారులనే పాత్రధారులుగా చెప్పటం సరికాదు మరి నగరం నడిబొడ్డున ఇంత జరుగుతున్నా సంబంధిత ఆర్ అండ్ బి అధికారుల మౌనం వెనుక మతలబు ఏంటని పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు.పురపాలక సంఘం ఆర్ అండ్ బి మరియు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఇదంతా జరుగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అందుకే సంబంధిత అధికారులు అధికార యంత్రాంగం దృష్టి సారించి జరిగిన ఘటనలను మరచి ముందుందు తీసుకోవాల్సిన వాటిపై దృష్టి సారించాలని ప్రజలు విశ్లేషకులు పరిశీలకులుఅభిప్రాయపడుతున్నారు. లేనిచో ముందుందు జరుగు మరెన్నో పరిణామాలకు పై వారందరితో పాటు పాలకులు సైతం బాధ్యత వహించాల్సి వస్తుంది.

# పేదల పెన్నిది చిన్నారుల పాలిట దైవం డాక్టర్ కూరపాటి

- **వైద్యరంగంలోనూ సామాజిక రంగంలోనూ సేవ చేయటంలో మహా ఘనుడు**
- **డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఖమ్మం నగరంలో నిత్యం ఎందరో చిన్నారులకు వైద్య సేవలు అందిస్తూ చిన్నారుల పాలిట దైవంగా కొనియాడబడుతూ వైద్య వృత్తిలోనే కాకుండా సామాజిక సేవలో తలసీమియా బాధితుల కు ఆరాధ్య దైవంగా నిలిచి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ప్రముఖ చిన్నపిల్లల డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్. చిన్న, పెద్ద తారతన్యాలు లేకుండా అందరితో ఇట్టే కలిసి మెలిసి స్వభావం ఉన్న వ్యక్తి కూరపాటి ప్రదీప్ కుమార్. తాను సంపాదించుకున్న అభిమానులు మధ్య శనివారం తన పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోన్నారు .ఖమ్మం పరిసర ప్రాంతాల్లో నిరుపేదలకు అందుబాటులో వైద్య సేవలు అందిస్తూ యువ ఫౌండేషన్ పేరుతో స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి ఆయన సేవలు నిర్విరామంగా కొనసాగించడం విశేషం. క్రికెట్ రంగంలో క్రికెటర్లు ను నిత్యం ప్రోత్సహిస్తూ అటు క్రీడా రంగంలో కూడా తన దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. జన్మదిన సందర్భంగా పేద ప్రజలకు తనదైన సేవలు అందిస్తున్న



డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ కి ప్రజాజ్యోతి పత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో పలకరించి నిండు నూరేళ్లు ఆయురాఆరోగ్యాలతో జీవిస్తూ ఇలానే సామాజిక సేవలో సంతోషంగా జీవిస్తూ ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.










# నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నూతి సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** డిసెంబర్ 1 న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కి నూతన అధ్యక్షులుగా నూతి సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు.సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను నియమించిన విషయము అందరికీ తెలిసిందే.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి వైరా మండలం లక్ష్మీపురానికి చెందిన సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు నూతి సత్యనారాయణ గౌడ్ ను నియమించగా సోమవారం డిసెంబర్ ఒకటి న మధ్యాహ్నం 03.00 గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు , వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు , రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి ,శాసనసభ సభ్యులు మట్టా రాగమయి ,మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొంటారు. వీరితో పాటు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు నాయుడు సత్యనారాయణ,రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు,శాసన సభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు లు పాల్గొనెదరు. జిల్లా కాంగ్రెస్ నాయకులు , జిల్లా లోని మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ఆత్మ కమిటి చైర్మన్ లు,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు,బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రస్తుత, మాజి ప్రజా తినిధులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్య లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్.కృష్ణయ్య బి.సి సంఘం జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు ధనలక్ష్మికి ఘన సన్మానం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం జిల్లా కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకురాలు కొరివి ధనలక్ష్మికి నూతనంగా ఆర్.కృష్ణయ్య బి.సి జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా కొరివి ధనలక్ష్మిని శాలువాలు,పుష్ప గుచ్చాలు తో ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,ఛాంబర్ ఆఫ్ కామర్స్ విన్నర్ మాటేటి కిరణ్,ప్రైవేట్ ఉద్యోగుల యూనియన్ మహిళా నాయకురాలు పోతురాజు రమాదేవి,మరియా కుమారి ,కళాకారులు పమ్మి రవి,ఉద్యమకారులు నాగులమీర, మంచికంటి నరేష్,గాజుల రవి,గొట్టిముక్కల శ్రీను,మల్లేష్,జ్యోతి పాల్గొన్నారు

## మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ వినతిపత్రం అందజేత



**తల్లాడ, నవంబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలో పంచాయతీ ఎలక్షన్స్ సందర్భంగా తల్లాడ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ అధ్యక్షతన సూపరింటెంట్ కి పంచాయతీ ఎలక్షన్ లో వీడియోగ్రఫీ వర్క్ నిమిత్తం ప్రభుత్వం నుంచి ఏదైనా అవకాశం ఉంటే తల్లాడ మండలంలో ఉన్నటువంటి ఫోటోగ్రాఫర్లకు వర్క్ ని షేర్ చేయాలని వారు వినతిపత్రాన్ని తల్లాడ మండల ఎండిఓ ఆఫీస్ సూపరింటెంట్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల ఫోటోగ్రాఫర్ల ప్రెసిడెంట్ గుమ్మా రామకృష్ణ, గురిజాల నారాయణరావు , ఎస్ కే ఆసిఫ్, చిట్టెం రామారావు, కిషోర్ ఫోటో అండి వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## నూతనంగా ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నాగండ్ల దీపక్ చౌదరి

- శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం సిటీ మైనారిటీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులు, పార్టీ అధిష్టానం పెద్దల ఆశీస్సులతో ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా నియామకం కాబడిన నాగండ్ల దీపక్ చౌదరి ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి,పుష్పగుచ్చం ఇచ్చి ప్రత్యేకంగా అభినందించి,శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం సిటీ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ బెగ్,కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన ఏ ఎస్ ఐ ను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సై బి. దీప్లా ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారని, ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ

- శాలువా కప్పి అభినందించిన రామసహాయం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షులు నూతి సత్యనారాయణ పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని శనివారం నగరంలోని నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి సత్యనారాయణకు శాలువా కప్పి అభినందించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఘన విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు విజయాబాయి, కొప్పుల చంద్రశేఖర్, ముల్లపాటి సీతారాములు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కొంటెముక్కల నాగేశ్వరరావు నామినేషన్




**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** రఘునాధపాలెం మండలం లో కోటపాడు గ్రామం లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా తరుపున సర్పంచ్ కొంటెముక్కల నాగేశ్వరరావు,అభ్య ర్థిగా శనివారం నామినేషన్ వేశారు. గ్రామపంచా యతీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సంద ర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని పోటీ చేస్తున్నానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. శుభ్రత, నీటి సదుపాయాలు, రహదారుల అభివృద్ధి వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ధ్యేయంతో సర్పంచ్ పదవికి పోటీ చేయాలని నిర్ణయించి నట్లు పార్టీయా అభ్యర్థి నాగేశ్వరరావు తెలిపారు. అంటూ ప్రజల ఆశీర్వాదం గ్రామ ప్రజల అభి మానం, సహకారమే తమ విజయం నిర్ణయిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొంగర నరేష్,షేక్ ఆరిఫ్,కాముని రమేష్, కొంగర చలపతిరావు,చంద్రగాని లింగయ్య,కాముని సామేలు, ఉపేందర్. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గరికపాడు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా శీలం నాగమణి నామినేషన్ దాఖలు

- శీలం సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ..




**తల్లాడ (వైరా), నవంబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్):** వైరా మండలంలోని గరికపాడు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా శీలం నాగమణి నామినేషన్ దాఖలు చేశారు. శనివారం గ్రామంలో అధికారులకు ఆమె నామినేషన్ పత్రాలను అందించారు. కాంగ్రెస్ పార్టీలో ఆమె భర్త సురేందర్ రెడ్డి సుదీర్ఘ కాలం పాటు సేవలందించారు. గతంలో అనేక పదవులను పొందిన ఆయన గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో పంచాయతీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయనకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ నాయకులు తమ మద్దతు ప్రకటించారు. గరికపాడు గ్రామం నుంచి మంచి ప్రజాధారణ కలిగిన నాయకులుగా గుర్తింపు కలిగి ఉండటం గ్రామ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించారు. గ్రామం సర్పంచిగా శీలం నాగమణి గెలిచే అవకాశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాకంటి వెంకటస్వామి, తెల్లూరి భూషణం, సంగీతపు నరసింహారావు, నల్లటి రామారావు, సంగీత సైదులు, మాగంటి అప్పయ్య, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి లను బాధితులకు అందజేసిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శనివారం వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు సిఫార్సు మేరకు మంజూరైన దాదాపు 4.25 లక్షల రూపాయల సీఎం.ఆర్.ఎఫ్ ఎల్ వో సి పత్రాలను స్థానిక మంత్రి కార్యాలయం నందు లబ్ధిదారులకు అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల యుగంధర్ ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.పాల్గొన్న ముఖ్య నాయకులు సాధు రమేష్ రెడ్డి , ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,నాళం సతీష్, ఆలే సాయికిరణ్,వల్లపు ఉపేందర్(లక్కీ), నాగేశ్వరావు పాల్గొన్నారు.

## తుమ్మల యుగంధర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శనివారం ఖమ్మం పట్టణ ప్రముఖ వైద్యులు కూరపాటి ప్రదీప్ కుమార్ జన్మదిన సందర్భంగా రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ని,సాధు రమేష్ రెడ్డి ని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**కారేపల్లి, నవంబర్ 29, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని నాను నగర్ తండా గ్రామపంచాయతీకి చెందిన టిఆర్ఎస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు శ నివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాను నగర్ తండా మాజీ ఉపసర్పంచ్ ధారావత్ మధు, ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, అడపా పుల్లారావు ఆధ్వర్యం లో వైరా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మె ల్యే మాలోత్ రామదాసు నాయక్ చేతుల మీదుగా కాంగ్రెస్ కండవకప్పి 50 కుటుంబాలను కాంగ్రెస్ పార్టీలో చేర్పు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై గ్రామ అభివృద్ధి కొరకు ఈరోజు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినారు. గ్రామ అభివృద్ధి కొరకు నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన గ్రామస్తులు ఎమ్మెల్యేకి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరుగు,పొరుగు ల సఖ్యత హక్కుల అమలతోనే ఆదర్శ సమాజం పలువురు వక్తలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఇరుగు పొరుగు మధ్య సఖ్యత ,హక్కుల నిష్పక్షపాత అమలు తోనే ఆదర్శ ఇరుగు,పొరుగు ల ఆదర్శ సమాజం ఏర్పడుతుందని పలువురు వక్తలు అన్నారు. ఆదర్శ పొరుగు ఆదర్శ సమాజం రౌండ్ టేబుల్ సమావేశం లో వక్తల సందేశం జమాఅతె ఇస్లామీ హింద్ దేశవ్యాప్తంగా నవంబర్ 21-30 వరకు నైబర్స్ రైట్స్ క్యాంపెయిన్ (పొరుగు వారి హక్కులు) ప్రచార ఉద్యమంలో భాగంగా స్థానిక కార్యాలయంలో జమాఅతె ఇస్లామీ హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనాబ్ రషాదుద్దీన్ అధ్యక్షతన ముస్లిం మేధావులు రౌండ్ టేబుల్ సమావేశం లో పలువురు వక్తలు మాట్లాడారు. తొలుత ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ పొరుగున ఉన్న బంధువులు, అపరిచితులైన పొరుగువారు, పక్కనున్న మిత్రులు,బాటసారులు, మీ అధీనంలో ఉన్న జనం పట్ల ఉదారబుద్ధితో వ్యవహరించాలన్నారు. మరొక ముఖ్య




అతిథిగా పాల్గొన్న ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు జఫర్ అలీ మతీన్ మాట్లాడుతూ సత్సమాజ నిర్మాణం కావాలంటే, శాంతియుత , సమైఖ్య జీవనం కొరకు , ప్రతి ఒక్కరు సత్ ప్రవర్తన,పొరుగు వారిపట్ల సత్ సంబంధాలు కలిగి ఉండాలి అని కోరారు.డిజిటల్ ప్రపంచంలో ఇతరుల భావాలను గౌరవిస్తూ పిల్లలకు పొరుగువారి హక్కులను బోధించడం, తినుబండారాలు, ఆట వస్తువుల విషయంలో పక్కవారిని కూడా భాగస్వాములను చేయాలని అన్నారు. డేర్ సెక్రెటరీ డాక్టర్ ఫయాజ్ మాట్లాడుతూ జమాఅతె ఇస్లామీ హింద్ నిర్వహించిన పొరుగు హక్కుల ఉద్యమం వలన పొరుగు వారి మధ్య నైతిక విలువలు మానవ బంధాలు బలపడతాయని అన్నారు . చివరిగా సభధ్యక్షులు జనాబ్ రషాదుద్దీన్ మాట్లాడుతూ సమాజంలో సఖ్యత,సత్సంబంధాలు, మానవతా విలువలను పెంపొందించేందుకు జమాతే ఇస్లామి హింద్ దేశవ్యాప్తంగా పది రోజుల పాటు ఆదర్శ పొరుగు ఆదర్శ సమాజం పేరుతో ప్రత్యేక ఉద్యమాన్ని ప్రారంభించింది.పొరుగువారి పట్ల సత్ప్రవర్తన కలిగి ఉండడం ఇంకా మన పిల్లలకు కూడా అదే శిక్షణ ఇవ్వడం, మంచి పొరుగు వారిగా మారడం - మంచి పొరుగు వారిగా మార్చుకోవడం అదే నిజమైన దైవభక్తి, వేగవంతమైన పట్టణ జీవితం, అపార్ట్మెంట్ సంస్కృతి వంటి పరిణామాల వల్ల, ఒకప్పుడు కుటుంబంలా ఉన్న పొరుగువారితో సంబంధాలు మెల్లగా కోల్పోయాయని అన్నారు. ఈ ఉద్యమం పొరుగు వారి మధ్య నైతిక విలువలు మానవ బంధాలు బలపడేందుకు తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్ , జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా ,ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి,సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్ ,నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్, ,జిల్లా మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్ ,ఎంపీజే రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ఖాసిం, ఐట రీజనల్ సెక్రెటరీ, మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్ జేమ్స్ స్కూల్ కరస్పాండెంట్ షేక్ నసీరుద్దీన్ ,విద్యావంతులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై శిక్షణ కార్యక్రమం





**సత్తుపల్లి నవంబర్29(ప్రజా జ్యోతి )** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పిఓలు, ఏపీవోలకు స్థానిక డిగ్రీ కళాశాలలో స్థానిక సంస్థలు ఎన్నికలపై శిక్షణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సిబ్బందికి ట్రైనింగ్ ఇచ్చే కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ మధుసూదనా చారి 390 మందికి ట్రైనింగ్ ఇచ్చారు. ఎలక్షన్ సమయంలో పూర్తి చేయవలసిన ఫారాలు, పోలింగ్ ముందు రోజు సిబ్బంది విధులు ఎలా నిర్వహించాలో అవగాహన కల్పించారు. ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభం అవుతుందని, మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎలక్షన్ నిర్వహించాలని తెలియజేశారు. అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ ప్రారంభమవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.


## వేసవికాలం విద్యుత్ అవసరాలకు ప్రణాళిక సిద్ధం

- పెద్ద కోరుకొండి ఎ ఈ ఎండి అబ్దుల్ ఆసిఫ్



**కల్లూరు నవంబర్ 29 ప్రజా జ్యోతి** కల్లూరు మండలం కేంద్రం పెద్ద కోరుకొండి సబ్ స్టేషన్ నూతన ఏఈ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎండి అబ్దుల్ ఆసిఫ్ గతంలో పెద్ద కోరుకొండి వీధులు నిర్వహించిన ఏఈ రామకృష్ణారెడ్డి కొత్తగూడెం డి పి ఈ గా ప్రమోషన్ పై బదిలీ అయ్యారు. ఏ ఈ అబ్దుల్ ఆసిఫ్ మాట్లాడుతూ సబ్ స్టేషన్ పరిధిలోని 16 గ్రామ పంచాయతీలలో నూతన ఇందిరమ్మ గృహాల మీటర్ల సెట్టింగ్ మరియు లూజు లైన్ ల సమస్యల గురించి లబ్ధిదారుల ఫిర్యాదు మేరకు సరి చేయబడును అని తెలిపారు. రైతులకు 24 గంటల త్రీ పేస్ నాణ్యమైన విద్యుత్ అందించుటకు వేసవికాలం విద్యుత్ కొరత నివారణకు ముందస్తు ప్రణాళికలో భాగంగా లింగాల గ్రామంలో 33 కె వి సబ్ స్టేషన్ నిర్మాణం కాబోతుందని మరియు బుడ్డి ట్రాన్స్ఫార్మర్ ల ఏర్పాటు చేస్తున్నామన్నారు. యాసంగి పంట తరుణంలో లో ముందస్తు గా రైతులు సమస్యల ఫిర్యాదు మేరకు వెంటనే సమస్యను తమ సిబ్బందితో పరిష్కరిస్తాం అన్నారు.

## దీక్ష దివస్ కు ఖమ్మం తరలిన బి ఆర్ ఎస్ శ్రేణులు



**కల్లూరు నవంబర్ 29 ప్రజా జ్యోతి :** జిల్లా కేంద్రం ఖమ్మం పట్టణం లో శనివారం జరిగిన దీక్ష దివస్ కార్యక్రమానికి టిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి డాక్టర్ లక్కినేని రఘు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష రాష్ట్రం సాధించి 16 సంవత్సరాల పూర్తయిన సందర్భంలో ఖమ్మం పట్టణ కేంద్రంలో జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష దివస్ కు టిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని జీర్ణించుకోలేక తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి మరణపు అంచులు దాకా వెళ్లి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత నాయకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కితాబిచ్చారు. ఈ తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ శ్రీరామరక్ష అని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అండ అని కితాబ్ ఇచ్చారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అనేక చోట్ల బీర్ ఎస్ పార్టీ ఏకగ్రీవంగా కైవసం చేస్కుందని గుర్తు చేశారు. ప్రాణత్యాగానికి సైతం సిద్ధపడిన కేసీఆర్ని క్షేత్రస్థాయిలో ప్రజలందరూ తమ గుండెల్లో గూడు కట్టుకున్నారని అనడానికి ఇప్పటికే ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలే నిదర్శనమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కెసిఆర్ చేసిన అభివృద్ధి స్థానిక సంస్థల ఎన్నికలలో విజయ దుందుభి మోగిస్తుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద పోయిన నారాయణరావు, ఎస్ కే ఇస్మాయిల్, గుండ్ల కోటేశ్వరరావు, బానోతు కృష్ణ, ఎస్కే కమ్లి, బుర్రి నరసింహారావు, ఎనుముల శివ, ఎనుముల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన యంగల మరియమ్మ

- గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపిన వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్



**వైరా, నవంబర్ 29, ప్రజాజ్యోతి:** వైరా మండలం పుణ్యపురం గ్రామపంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.సర్పంచ్ గా యంగల మరియమ్మ ను గ్రామ ప్రజలు నాయకులు వేరే నామినేషన్ ఏమి లేనందున అధికారులు ఏకగ్రీవంగా ప్రకటించారు. ఇదే విషయం గురించి వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కార్యాలయంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు వచ్చి మర్యాదపూర్వకంగా కలిసారు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గ్రామ సర్పంచ్ యంగల మరియమ్మకు, గ్రామ ప్రజలకు అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, పుణ్యపురం గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. గతంలో పుణ్యపురం గ్రామానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని అక్కడ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజా ప్రభుత్వాన్ని అక్కడి నుంచే ప్రారంభించి ఊరి అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా పరిపాలనను పుణ్య పురం గ్రామంలో అమలు చేసినందుకు కృతజ్ఞతగా గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ గ్రామాన్ని ఏకగ్రీవం చేసి కాంగ్రెస్ సర్పంచ్ గా మరియమ్మను క్యాంపు కార్యాలయానికి తీసుకొచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగబోయిన కృష్ణ, పుణ్యపురం మాజీ సర్పంచ్ గద్దె మల్లికార్జున్, యంగల కృష్ణ, పుణ్యపురం మాజీ సర్పంచ్ జోనేనోయిన వెంకటేశ్వర్లు, ఆవల నాగబాబు, వాకదాని నాగరాజు, వైరా నియోజకవర్గ నాయకులు మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మచ్చ వెంకటేశ్వర రావు (బుజ్జి), పమ్మి అశోక్, కట్ల సంతోష్, పణితి శ్రీను, శీలం చంద్రశేఖర్ రెడ్డి, తుమ్మపల్లి కృష్ణారావు, పుల్లం రాజు, కొండల రాజు, సైదులు రాజు, ఊరుకొండ నాగేశ్వరావు, నారపోగు రవి, మెరుగు వెంకటి, గద్దె శ్రీనివాస రావు, కంభంపాటి అప్పారావు, నాగబోయిన నాగేశ్వరరావు, కంభంపాటి కరుణాకర్ రావు, బట్టు యాలాద్రి, మేగనం మహి, తదితర గార్లు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్ధులను గెలిపించండి.

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతునేని సుదర్శన్,
- సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపు..





**పాలేరు ఆర్.సి నవంబర్29 ప్రజా జ్యోతి:** ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినని సుదర్శన్, సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు శనివారం మండలంలోని మల్లేపల్లి గ్రామశాఖ, పార్టీ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గ్రామాలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ,ఇందుకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ శాఖ కార్యదర్శి చీర్ల రాధాకృష్ణ అధ్యక్షుని ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మాజీ సర్పంచ్ తాళ్ళూరి రవి, మాజీ ఉపసర్పంచ్ మాదాల చిన్న వెంకటేశ్వర్లు, హై స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ తెలగమల్ల వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు చీర్ల ముత్తయ్య, కట్టా రంగయ్య, వక్కంతుల శ్రీనివాస్, పార్టీ శాఖ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** మండలం పరిధిలో తక్కెళ్ళపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికల బరిలో మంద కృష్ణ మాదిగ ఆశీస్సులతో ఎమ్మార్పీఎస్ సర్పంచ్ అభ్యర్థిగా ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ శనివారం నామినేషన్ దాఖలు ఈ సందర్భంగా సునీల్ మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో మాదిగ జాతి కోసమే కాకుండా సమాజంలో ఉండబడి అన్నీ వర్గాల ప్రజల కొరకు సంక్షేమ పథకాలు సాధించిన చరిత్ర మందకృష్ణ మాదిగ గారికి ఎమ్మార్పీస్ ఉందని మంద కృష్ణ మాదిగ గారి ఆశీస్సులతో నామినేషన్ దాఖలు చేశామని రాజకీయంగా మాదిగలు స్వతంత్ర శక్తితో ముందుకు ఎదగాలని అందుకు స్ఫూర్తిగానే పోటీ చేస్తున్నామని మాట్లాడారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటికూరి రత్నాకర్ మాదిగ కూరపాటి ప్రభాకర్ మాదిగ గట్టిగుండి కిషోర్ మాదిగ కూరపాటి సురేష్ మాదిగ తక్కెళ్ళపాడు గ్రామ శాఖ అధ్యక్షులు కూరపాటి రామారావు మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ శ్రేయోభిలాషులు కృష్ణమాదిగ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ ఎన్నికల వేళ రఘునాథ పాలెం లో భారీ చేరికలు





**రఘునాథపాలెం ప్రజాజ్యోతి:** రఘునాథపాలెం గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నుండి దాదాపు 100కు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ పథకాల పట్ల ఆకర్షితులై వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ సమక్షంలో దాదాపు 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది. ముఖ్య నాయకులు మంద వెంకటయ్య, బండారి కనకయ్య, మంద నరేష్,మేక రాం నారాయణ, ఏరువా వెంకటేశ్వర్లు, ధర్నా నర్సింహా రావు, భూక్యా కుమార్,పులిపాటి శేషగిరి,జాలాది కృష్ణ,టూరిగంటి ప్రసాద్, కొమ్ము వెంకటేశ్వర్లు,గిరిజాల శ్యాంఈర్జాల శ్యామ్,పేరబత్తిన ప్రసాద్, కొండ్రు బలరాం,క్రిష్ణ శనివారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మనుకొండ రాధా కిషోర్,ఖమ్మం పట్టణ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,తాతా రఘురాం గ్రామ శాఖ అధ్యక్షులు బోయిన వెంకట నరసయ్య, గుడిపుడి రామారావు,అల్లిక సిత్తయ్య, రెంటల ప్రసాదు,గాజుల కృష్ణ, గాజుల వెంకటేశ్వర్లు, నంద్యా నాయక్,ధరవాత మంగు,పందుల ఉపేందర్, చిక్కుల రామయ్య,చందా వెంకయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## సర్పంచ్ బరిలో జర్నలిస్టు రత్న కిషోర్



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలం పరిధిలో బనిగండ్లపాడు గ్రామం లోని సర్పంచ్ గా నంద్రు రత్న కిషోర్ స్వతంత్ర అభ్యర్థిగా శనివారం నామినేషన్ను దాఖలు చేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న రత్న కిషోర్ కి అధికార పార్టీ సీటును కేటాయించకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా నేడు నామినేషన్ను పంచాయతీ కార్యాలయంలో వేశారు. ఆయన నిర్ణయంతో గ్రామీణ రాజకీయ వర్గాల్లో కొత్త ఉత్సాహం నెలకొంది రత్న కిషోర్ గత కొన్నిల్లుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ ప్రజా సమస్యలపై కట్టుదిట్టమైన రిపోర్టు రాస్తూ ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నారు సామాజిక సమస్యలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు స్థానిక ప్రజలతో కలిసి మెలిసి ఉండటం జీవనం సాగించిన అనుభవం ఆయనకు ఉంది ఈ అనుభవం రాజకీయాల్లోనూ ఆయనకు బలమైన ఆధారంగా నిలుస్తుందని స్థానిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు రత్న కిషోర్ నిత్యం ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను విని వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ఆయన మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కృషిచేయడం నా ప్రధాన లక్ష్మణ్ అని గ్రామానికి తగిన ప్రాధాన్యం రావడానికి అన్ని విధాల శ్రమిస్తానని రహదారులు తాగునీటి సౌకర్యం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తాను అని రత్న కిషోర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు యువతకు ప్రోత్సాహం రాజకీయాల్లో కొత్త తరం ముందుకు రావాలని ఆవశ్యకతను ఆయన ప్రత్యేకంగా రేఖాంకితం చేశారు. చదువుకున్న యువతి యువకులు సమాజ అభివృద్ధికి పాలుపంచు కోవాలంటే రాజకీయాల్లోకి రావడం అవసరమని అలాంటి వారిని ప్రోత్సహించడంలో ఆయన ఎప్పుడూ ముందు ఉంటాడని ఆయన తెలిపారు.

## మిషన్ భగీరథ కార్మికుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం



**కల్లూరు నవంబర్ 29 ప్రజా జ్యోతి** కల్లూరు మండల మిషను భగీరథ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం కార్మికులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. భగీరథ కార్మికులు వన సమారాధన లో ఆట విడుపు గా కలిసిమెలిసి వంట వార్పు స్వయంగా చేసుకొని సహబంతి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల ఐ ఎన్ టి యు సి మిషన్ భగీరథ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహారావు, రావు ప్రధాన కార్యదర్శి ఎ బాలకృష్ణ, సహాయ కార్యదర్శి గొండ్ల నరసింహారావు, కంచ పోగు ఉపేంద్ర, సబ్ డివిజన్ అధ్యక్షులు ఎం. తిరుపతిరావు, కల్లూరు మండల అధ్యక్షులు శెట్టి దేవదాసు, ఉపాధ్యక్షుడు యు. ప్రభాకర్, ఎం. వేణు, రాముడు, లక్ష్మణుడు, పి వి రామకృష్ణ, యు వెంకటేశ్వరరావు, వేణు బాబు, టి ఆర్ ఎస్ కే వి యు మండల అధ్యక్షులు మద్దెల రవి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఉపాధ్యక్షులు చింతలపూడి కృష్ణ, కార్మిక సోదరుల పాల్గొన్నారు.

## ఏఐసీసీ ఆధ్వర్యంలో బాలరాజుకు ఘన సన్మానం



**కల్లూరు, నవంబర్ 29 ప్రజా జ్యోతి** అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి.ఏనోష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రముఖ జర్నలిస్టు ధర్నాసి బాలరాజు ను ఘనంగా సన్మానించారు.టియుడబ్ల్యూజే (ఐజేయు) తెలంగాణ రాష్ట్ర, ఖమ్మం జిల్లా కమిటీ ఆంధ్రప్రభ సీనియర్ రిపోర్టర్ ధర్నాసి బాలరాజును ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా, జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీ జిల్లా సభ్యునిగా నియమించడంతో టీజీఎం చర్చ నందు ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఏనోష్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి నిర్మల్ కుమార్, జిల్లా మీడియా సెల్ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజ్,మండల అధ్యక్షులు ఎబినేజర్, దయాకర్, జాన్ పరంజ్యోతి, కొత్తపల్లి మెషేక్, నతానియేలు, ఓనేసిం, నాగేశ్వరావు, రాజశేఖర్, తిమోతి పలువురు పాస్టర్స్ పాల్గొన్నారు.

## శివాయిగూడెం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థిగా భూక్య కాంతమ్మ నామినేషన్



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** రఘునాధపాలెం పరిధిలోని శివాయిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా తరుపున సర్పంచ్ భూక్య కాంతమ్మ ,నామినేషన్ సేకరణ కేంద్రంలో వేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సంద ర్భంగా కాంతమ్మ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ధ్యేయంతో సర్పంచ్ పదవికి పోటీ చేయాలని నిర్ణయించి నట్లు పార్టీ అభ్యర్థి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఫ్రీ కరెంటు, అనేక పలు పథకాలు అమలవుతుండగా చూసి ప్రజలే సర్పంచిగా పట్టం కడతారని నమ్మకం ఉన్నది.అంటూ ప్రజల ఆశీర్వాదం గ్రామ ప్రజల అభి మానం, సహకారమే తమ విజయం నిర్ణయిస్తుందని భూక్య కాంతమ్మ ఆమె అన్నారు.

# పసుపులేటి శ్రీలత దంపతులు కాంగ్రెస్ లోకి చేరిక

- కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**స్థానిక నేలకొండపల్లి పట్టణానికి చెందిన సాయిరాం మెడికల్ నిర్వాహకులు పసుపులేటి శ్రీలత – ఉపేందర్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... "కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు గెలుపు గుర్రాలకే అవకాశం ఉంటుంది" అని స్పష్టంచేశారు. అందరూ ఏకతాటిపై పనిచేసి పార్టీ అభ్యర్థిని ఘనవిజయంతో గెలిపించాలని దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, మైసా శంకర్, రాంబాబు, దోసపాటి చంద్రశేఖర్,కనమర్లపూడి రమేష్, రాయపూడి నవీన్, ఐతనబోయిన శ్రీను, మన్నే రవి, లక్కమ్ ఏడుకొండలు, కొడాలి గోవిందరావు, వాకా శ్రీనాథ్, రమేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, సుభాన్, వంగవీటి రవి నాయకులు పాల్గొన్నారు.

## నేడు శారదా నర్సింగ్ హోమ్ వైరాలో మెగా హెల్త్ క్యాంప్



**వైరా నవంబర్ 29 ప్రజా జ్యోతి** వైరా డాక్టర్స్ అసోసియేషన్ లయన్స్ క్లబ్ వైరా గ్రేట్ విజన్ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ వారి సారధ్యంలో డాక్టర్ కేసోజు భరత్ బాబు స్వీయ పర్యవేక్షణలో వైరా కొనిజర్ల ఏనుకూరు తల్లాడ మండల పరిసర ప్రాంత ప్రజలకు అన్ని రకాల మల్టీ స్పెషాలిటీ సేవలతో వైరా శారదా నర్సింగ్ హోమ్ డాక్టర్ డి.కోటయ్య హాస్పిటల్ నందు ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపు నందు రక్త పరీక్షలు, యూరిన్ పరీక్షలు షుగర్ పరీక్షలు 2డి ఎకో పరీక్షలు ఉచితంగా చేయబడతాయని తెలిపారు. అలాగే గుండె, మెదడు, కాలేయ జబ్బులు, కిడ్నీ సంబంధిత వ్యాధులు, ఆర్థోపెడిక్ తో పాటు జనరల్ వైద్య సేవలు ప్రముఖ డాక్టర్లు అందిస్తారని కావున ప్రజలు అందరూ ఈ మెగా హెల్త్ క్యాంప్ సద్వినియోగం చేసుకోవాలని వైరా డాక్టర్స్ అసోసియేషన్ లయన్స్ క్లబ్, వైరా గ్రేట్ విజన్ నిర్వాహకులు కోరారు.

## VR.బంజారా కాంగ్రెస్ అభ్యర్థిగా పాల్తియా మహేష్ నామినేషన్



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** రఘునాధపాలెం మండలం VR బంజారా కాంగ్రెస్ తరుపున సర్పంచ్ అభ్యర్థిగా పల్తీయ మహేష్ నామినేషన్ వేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా మహేష్ అభ్యర్థి సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోందన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని. ప్రతి ఒక్కరూ పార్టీని నెలకొల్పిన అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.ప్రజల కోసం పనిచేసే నాయకులను ప్రజలు ఆదరించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు లక్క కొండలరావు, నరేంద్రబాబు, రాములు తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నిర్వహణ అధికారులకు శిక్షణ కార్యక్రమం





**కల్లూరు నవంబర్ 29 ప్రజాజ్యోతి** కల్లూరు పట్టణం రైతు వేదికలో శనివారం అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో కల్లూరు మండల స్థానిక ఎన్నికలపై ఎన్నికల నిర్వహించే అధికారులకు మరియు సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మాస్టర్ ట్రైనర్ ఎన్ సి హెచ్ సుదర్శన్ పాల్గొని ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ట్రైనర్ మాట్లాడుతూ ఎన్నికల విధులలో ఎన్నికల నిర్వహణ అధికారుల విధివిధానాలు గురించి బ్యాలెట్ బాక్స్ ఎలా ఓపెన్ చేయాలో ఏ విధంగా ఓటర్లతో ఓటింగ్ సరళని కొనసాగించాలో స్థానిక గ్రామాల ఎన్నికలలో ఉదయం 7 గంటల నుంచి ఒంటిగంట వరకు ఓటింగ్ ప్రక్రియ అనంతరం ఓట్లు లెక్కించి ఫలితాల లో సర్పంచ్ మరియు ఉప సర్పంచ్, వార్డు మెంబర్ ఫలితాల వెల్లడించాలని శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీవో రాజారావు, ఎన్ సి హెచ్ సుదర్శన్, పుల్లారావు, ఎన్నికల నిర్వహణ అధికారులు సీఆర్పీలు సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది రైతు వేదిక సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో ఘనంగా కొమ్మినేని శేషమ్మ 6వ వర్ధంతి వేడుకలు





**తల్లాడ, నవంబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ) మాతృమూర్తి శేషమ్మ 6వ వర్ధంతి వేడుకలను గ్రామంలోని స్వగృహంలో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఆపతి వెంకట రామారావు, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు (ట్రాక్టర్), బొమ్మగాని రామనాథం, సుంకర రోశయ్య, గోవిందు నరసింహారావు, ఉద్దగిరి రామారావు, గోవిందు సురేషు, గోగుల రాఘవ, గోన వీరయ్య, పులి వెంకట నరసయ్య, సూదా హనుమంతరావు, సుంకర రాజారావు, పిన్ని వీరయ్య, చింతల నరేష్, రాగం తంబి, తాళ్లూరి అమరయ్య, ఆదినారాయణ, పాలెపు నరసింహారావు, తాళ్ళ ఆగస్టీన్, కొత్తపల్లి దానయ్య, గొడ్ల రవి, షేక్ మైముద్ పాషా, వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ కళావతి బాయి పదవి విరమణ మహోత్సవం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ ఆర్ ఎం ఓ డాక్టర్ కళావతి బాయి పదవి విరమణ కార్యక్రమం ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్ లో గల ఆడిటోరియంలో ఘనంగా జరిగింది ముందుగా కళావతి బాయి శంకర్ నాయక్ దంపతులకు ఘనంగా పూలదండలతో శాలువతో సత్కరించి మెమొంటోని బహుకరించారు ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ గతంలో కళావతి బాయి డిఎంహెచ్వో గా విధులు నిర్వహించి మంచి పేరు సంపాదించింది అన్నారు అలాగే ఆర్ఎంఓ గా పనిచేసి అనేక ప్రశంసలు పొందారున్నారు రిటైర్డ్ అయిన తర్వాత కూడా మంచి శేష జీవితాన్ని ప్రజల మధ్య గడపాలని కోరారు ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ గా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం నరేందర్ ఈ కార్యక్రమంలో డాక్టర్ కొండలరావు ఖమ్మం మాజీ మేయర్ డాక్టర్ పాపాలాల్ డాక్టర్ జయ కుమార్ డాక్టర్ భాస్కర్ నాయక్ డాక్టర్ ఎల్.కిరణ్ కుమార్ డాక్టర్ బి కిరణ్ కుమార్ డాక్టర్ నెహ్రూ డాక్టర్ మురళీధర్ డాక్టర్ బిందు శ్రీ డాక్టర్ రవితేజ డాక్టర్ లక్ష్మణరావు డాక్టర్ రమేష్ డాక్టర్ మోహన్ రావు నర్సింగ్ సూపరింటెండెంట్ శాంతకుమారి మరియు కళావతి బాయి బంధువులు మిత్రులు అభిమానులు నర్సులు వాడు బాయ్స్ ఆసుపత్రి స్టాఫ్స్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రారంభ దశలో గుర్తింపు చికిత్స కీలకం

- డి ఎం ఎం హెచ్ ఓ డా.డి.రామరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**కుష్ఠ వ్యాధి పై నెలసరి సమీక్ష సమావేశంలో, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా.డి.రామరావు మాట్లాడుతూ, కుష్ఠ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రారంభ దశలో గుర్తింపు తక్షణ చికిత్స మరియు నిరంతర ఫాలోఅప్ అత్యంత ముఖ్యం అని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీపీఎంఒ,లేప్రోజీ నోడల్ పర్సన్స్ లు ప్రతి నేల ఆశా సమావేశంలో కుష్టు వ్యాదిపై చర్చించి ఆశాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కుష్ఠ వ్యాధిపై మానిటరింగ్‌ను మరింత బలోపేతం చేయాలని అనుమానిత కేసులపై సమగ్ర స్క్రీనింగ్ చేపట్టాలి, ఫీల్డ్ స్థాయిలో డేటా సేకరణ,ఫాలోఅప్,ఔషధాలు సమయానికి అందించడంపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని సూచించారు.వ్యాధి లక్షణ లను గురించి వివరించుతూ,చర్మంపై రంగు మారిన లేదా తెల్లటి మచ్చలు, ఆ మచ్చల ప్రదేశాల్లో స్పర్శ, చేమట పట్టక పోవడం చేతులు, కాళ్లు మొద్దుబారడం,నరాలు మందపాటు లేదా నొప్పి లేకుండా గాయాలు కావడం ఇలాంటి లక్షణాలు ఉన్న వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.డా.డి.రామరావు సమాజంలో ఇంకా కుష్ఠ వ్యాధిపై అపోహలు,తప్పుదోవ పట్టించే అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. వీటిని తొలగించడానికి ఆశా కార్యకర్తల ద్వారా ప్రజల్లో అవగాహన,ఇంటింటి ప్రచారం,గ్రామసభలు,ఆరోగ్య విద్యా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సరైన సమాచారం చేరవేయాలని సూచించారు. కుష్ఠ వ్యాధి చికిత్సతో పూర్తిగా నయమయ్యేది కాబట్టి భయం లేదా వివక్ష అవసరం లేదని వివరించారు. ఈ సమావేశంలో పి ఎం ఓ భోజ నాయక్, డీపీఎంఒ లు మరియు జిల్లాలోని వివిద ప్రాథమిక ఆరోగ్య కేంద్రల నుండి వచ్చిన లెప్రసి నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక వేధింపులతో పోక్సో కేసు నమోదు

**సత్తుపల్లి నవంబర్29(ప్రజా జ్యోతి )**ఓ మైనర్ బాలికను ప్రేమించమని వెంటపడిన, దాడి చేయడంతో పోక్సో కేసు నమోదు అయిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఎస్ ఐ ప్రదీప్ తెలిపిన వివరాల ప్రకారం ఓ మైనర్ బాలికను ప్రేమించమని, వేధిస్తుండటంతో ఆ బాలిక ఫిర్యాదు మేరకు పటాన్ షాకీర్, షేక్ లాల్ మౌలా అలియాస్ షరీఫ్ అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి కోర్టుకి హాజరు పరిచినారు.

## వెంకటాపురం సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొగ్గులు గోవర్ధన్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి శనివారం నామినేషన్ దాఖలు చేసినారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చా వా రామకృష్ణ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పంభి సాంబశివరావు వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి గారు వెంకటాపురం మాజీ సర్పంచ్ బొగ్గుల లక్ష్మి రాజుపాలెం మాజీ సర్పంచ్ బూసుపల్లి వెంకటరెడ్డి గారు, ఎర్రమల శ్రీనివాస్ రెడ్డి గారు మండల కాంగ్రెస్ నాయకుల క్రమిస్ట్,అండ్ డ్రగ్గిస్ట అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి గారు బూసుపల్లి జగన్మోహన్ రెడ్డి, బొగ్గుల సత్యనారాయణ రెడ్డి, వేముల వెంకటేశ్వరరావు,, మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్ రాజుపాలెం మాజీ సర్పంచ్ దోమందుల నాగేష్,కుంపటి రమేష్ కొరకుప్పల, వెంకయ్య కాటూరి మరియదాసు, కుంపటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న వాహన రిజిస్ట్రేషన్ కార్డు పబ్లిక్ నోటీసు




**రఘునాథపాలెం ప్రజాజ్యోతి :** ఖమ్మం నగరానికి చెందిన కరిషా ఉపేందర్ తండ్రి పేరు గురవయ్య అను వ్యక్తి ఇండికా వి టూ డి.ఎల్.స మోడల్ వాహనం ఎ. పి.01 అర్ 3444 అను నంబర్ గల కారుకి సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (రిజిస్ట్రేషన్ బుక్) తేదీ 15 నవంబర్ 2025 న తెలియకుండా స్థానిక మంచుకొండ పరిసర ప్రాంతంలో పోగొట్టుకున్నందున ఎవరైనా దొరికితే రఘునాథ పాలెం పోలీస్ స్టేషన్లో సమాచారం అందజేయగలరని కోరారు. ఈ కారుకి సంబంధించి ఎవరైనా దుర్వినియోగం చేసినా చట్ట పరిధిలో బాధ్యత వహిస్తారని కారు యజమాని కరిషా ఉపేందర్ ఈ సందర్భంగా తెలిపారు.

## మల్లు నందిని సమక్షంలో మహదేవపురంలో కాంగ్రెస్ కి చేరికలు



**మధిర ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మహాదేవపురం లో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్, ప్రస్తుత సొసైటీ డైరెక్టర్ బీసీ నాయకులు బట్టా గోవిందరాజు ఆధ్వర్యంలో 10 కుటుంబాలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అధ్యక్షతన కాంగ్రెస్ నాయకులు ఆదూరి శీను నాయకత్వంలో మహాదేవపురం లో పది కుటుంబాలకు చెందిన టిఆర్ఎస్ నాయకులు బట్ట గోవిందరాజు ఆధ్వర్యంలో మల్లు నందిని కాంగ్రెస్ పార్టీ లో కి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలోని పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఒక్కసారిగా టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు రావడంతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్తేజం వచ్చిందని కాంగ్రెస్ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎప్పుడూ అండగా ఉంటామని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేసిన గంటా తిరుపతమ్మ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ములుగుమాడు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గంటా తిరుపతమ్మ 8 మంది వార్డు మెంబర్లు తో కలిసి సుమారు 700 మందితో భారీ ర్యాలీగా మేళ్ల తాళాలతో నామినేషన్ దాఖలు చేశారు మొలుగుమాడు గ్రామ అభివృద్ధి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క సహాయ సహకారాలతో గంటా కుటుంబానికే సాధ్యపడుతుందని గ్రామస్తులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లేపల్లి బాబురావు రేళ్ళచర్ల శ్రీనివాసరావు మైలవరపు సత్యనారాయణ గంట వెంకట్ గంట నాని శబరీష్ నెల్లూరి మణికంఠ గంటా గోపి రామిశెట్టి వాసు జిల్లేపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## కేవీ మాతృమూర్తి శేషమ్మకు నివాళులర్పించిన గోపాలపేట నాయకులు



**తల్లాడ, నవంబర్ 30 (ప్రజాజ్యోతి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాజకీయ వ్యూహకర్త కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ) మాతృమూర్తి శేషమ్మ 6వ వర్ధంతి వేడుకలను అన్నారుగూడెంలో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోపాలపేట నాయకులు నల్లమోతు మోహన్ రావు, కూచిపూడి వెంకటేశ్వరావు, చల్లగుండ్ల కృష్ణ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిని పేరసాని వెంకటేశ్వర్లు, శనక్కాయల నరసింహారావు, తంబాల మొయిజ్, గంగరాజు తదితరులు ఉన్నారు.